ముష్టి సన్మానం

హోటలుబిల్లు చెల్లించి, బైట గుమ్మంలో అడుగుపెట్టేనో లేదో, పది పదిహేనుగురు ముష్టివాళ్లు నామీద ఒక్కసారిగా దాడిచేశారు. వాళ్లను తప్పించుకొని, నాలుగడుగులు ముందుకు వేసేసరికి, ఒక విచిత్ర యాచకుడు అడ్డుతగిలేడు నాకు.

"బాబూ, సన్మానం! ఒక్క సన్మానం చేయించండి" అని దీనంగా యాచిస్తున్నాడు కాఫీహోటల్లోకి వస్తూపోతూన్న జనాన్ని. కాని, పాపం, అతని మొర ఎవరూ విన్నట్లే కనిపించదు. అవునుమరి, అసంఖ్యాకములైన ఆ కంఠధ్వనుల్లో ఒక అల్పమానవుని రోదనధ్వని ఏపాటిది?

నాకుమాత్రం చాలా ఆశ్చర్యం కలిగింది. ఆ హోటలుకు వెళ్లడం అదే మొదటిసారి. అందుచేత యీ యాచన వింతగా కనిపించింది. మరి, తరచు ఆ చుట్టుపక్కల మసలే వ్యక్తులకుమాత్రం పాతసంగతేమో, తెలియదు తిండికి ముష్టెత్తేవాళ్ళను అందరూ ఎరుగుదురు. గుడ్డకోసం యాచించేవాళ్లు కూడా సామాన్యమే. అక్కడక్కడ సినీమాడబ్బులకోసంకూడా అర్థించడం కద్దు. కాని, ఆ రహస్యం పైకి వెల్లడికానీయరు. వీళ్ళకు మరొక మెట్టు పైన ఉన్నారు చేబదులు పుచ్చుకుని, ఎగకొట్టే ఘరానా యాచకులు. వీళ్ళను తలదన్నేరకం — షైనాలో సంభవించిన భూకంపానికి (నష్టంలేకపోయినాసరే, ఇబ్బందిలేదు!) మన వూళ్లో ముష్టెత్తే ప్రపంచసేవకులు. వీళ్ళకు బహుశా రాయలసీమలో నిత్యం విలయతాండవం చేస్తున్న క్షామదేవత సంగతి తెలిసివుండదు. యిత్యాదులను నిత్యమూ ఎంతోమందిని చూస్తూనే ఉన్నాము. కాని, సన్మానంకోసం యింత పబ్లిక్‌గా యాచించేవారినిమాత్రం నేనెన్నడూ చూడలేదు సరికదా, అటువంటి వాళ్లున్నారని వినలేదుకూడాను. (ప్రైవేటుగా ప్రాధేయపడ్డవాళ్లున్నా, అది లోపాయికారీ విషయంలెండి!)

యింతకూ అసలు విషయం — ఏ హోదాతో ఆ వ్యక్తి సన్మానభిక్షాన్ని అర్థిస్తున్నాడో తెలుసుకుందామని కుతూహలం కలిగి దగ్గరికి వెళ్ళేను. నేనూ తనవంటి ఒక యాచకుణ్ణే అనుకున్నాడు కాబోలు, ఆ ముష్టివాడు నన్ను జబ్బపట్టుకుని పక్కకులాగుతూ, "దారిలో లేవయ్యా, దానంచేసే ధర్మాత్ములు వస్తూపోతూంటారు" అన్నాడు. వెంటనే నేను మహాకోపంతో చెయ్యి విదిలించుకుని,

"ఎవర్ననుకుంటున్నావురా, ఫూల్! నేనేం ముష్టివాణ్ణనుకున్నావా?" అన్నాను, నలిగిపోయిన చొక్కామడతలను సరిచేసుకుంటూ.

వాడు కొంచం చిన్నబుచ్చుకున్నాడు. "బాబూ, యీరోజుల్లో, దాతలెవరో యాచకులెవరో బట్టలనుబట్టి పోల్చుకోలేం చూడండి" అన్నాడు.

కాళ్లు పట్టుకోకపోయినా, కనీసం క్షమార్పణైనా కోరుతాడనుకున్నాను కాని, అలాంటిదేం జరగలేదు సరికదా, పైగా మాటల్లోకూడా అహంభావం గోచరిస్తోంది. అయినా, ఆత్మగౌరవానికి లోపం ఎందుకు రావాలని, "సరేలే, యీసారికి క్షమించాను. యింతకూ, నువ్వు డబ్బు, దస్కం యాచించక, సన్మానంకోసం ముష్టెత్తుతున్నావు, ఏమిటి సంగతి?" అన్నాను ఠీవిగా నిలబడి. అప్పటికింకా సిగరెట్టు ముట్టించలేదు. లేకపోతే యింకా దర్జాగా నిలబడేవాణ్ణేమో!

యాచకుడు నన్ను నఖశిఖపర్యంతం ఒక్కసారి సవిమర్శనగా చూశాడు. ఆ గుంటలు పడ్డ కళ్లలో ఆశాభావం మెరుస్తోంది.

"అయ్యా, మీకెంతైనా పుణ్యముంటుంది, నాకొక సన్మానం చేయించండి" అన్నాడు, జేబులోంచి మసీదుమార్కు సిగరెట్టైతీసి, అగ్గిపెట్టె యిమ్మన్నట్లు సంజ్ఞ చేస్తూ.

"నీకు సన్మానం ఎందుకు చేయాలోయ్?" అని అడిగేను, దాతహోదాతో.

డి. కె. ప్రసాదశాస్త్రి

"ఎందు కేమిటండీ, నా పాండిత్యానికి." అన్నాడు.

పాండిత్యానికా? ఒక్కసారి ఆశ్చర్యపోయాను. విద్వత్తుకు అంత ఆదరణ లేకుండాపోయిందా? పరమ భాగవతోత్తముడు పోతన ఒక్కసారి నాకళ్లముందు మెరిసేడు. మానసికంగా చాలా విచారించాను. ఇతడెవరో కవి అయివుంటాడనుకున్నాను. అతని కవితాకన్యను ఆదరించేవారెవరూ లేకపోయారు కాబోలు, అనాథ అయిపోయింది. మరొకసారి ఆవింత యాచకుణ్ణి చూశాను. చిరిగి, మాసిపోయిన బట్టలు, పెరిగిన గడ్డం, తైలసంస్కారంలేని జీబురుజుట్టు, తెగిపోగా పునః మరమ్మత్తుకులోనైన పాదరక్షలు, వీటి నన్నింటిని మించి, వల్లెవాటుగా కప్పుకున్న పాత కండువా, నిజంగా అనాదరణకు లోనైన ఒక కవికుమారుడులాగే కనిపించాడు. దాంతో అతనంటే నాలో ఒక విధమైన గౌరవభావం నాకు తెలియకుండానే ఏర్పడింది. పూర్వకాలంలో అతడు కోరిన అగ్నిపేటికను యిప్పుడు అనుగ్రహిస్తూ, కొంచం మర్యాదగా,

"అయితే కవులన్నమాట!" అన్నాను.

అది అనువుగా తీసుకుని, ఆ మహానుభావుడు కొంచం ఠీవిగా నిలబడి, "అలా లోపలికి వెళ్లి మాట్లాడుకుందాం రండి" అని కాఫ్యాలయంకేసి చూపించాడు. ఏదో వింతగా ఉన్నది అతని సంగతి తెలుసుకుందామన్న కుతూహలంతో, అంగీకారసూచకంగా తల ఊపేను. నిజానికి, ఆనాడు ఆదివారం అవడంవల్ల నా కార్యక్రమం రెండు పేజీలైనా ఉంది. అయినా దాన్ని ఒక మూలపెట్టేసి, యీ గ్రంథంలోకి దిగేను, అంతరాత్మ వద్దంటున్నా వినక.

అతడే ముందు దారితీసేడు. ఆ వెనకాల నేను నడుస్తున్నాను. ఒక రిద్దరువ్యక్తులు మాకేసి వింతగా చూశారు. వాళ్ల కంటికి పురోగమిస్తున్న అతడు దాతగాను, అతన్ననుసరిస్తున్న నేను యాచకుడుగాను కనిపించామేమో! నిర్మానుష్యమైన ఒక మూలకు తీసుకువెళ్లేడా కవి. ఇద్దరం చెరొక కుర్చీమీద కూర్చున్నాం. నిజానికి నేనే దాత నవడంవల్ల అయ్యరును పిలిచి, ఒక కాఫీ తెమ్మన్నాను, వ్యవహారాన్ని తేలిగ్గా పోనిద్దామన్న ఉద్దేశ్యంతో.

వెంటనే ఆ వ్యక్తి "ముందు ఘనపదార్థం సేవిస్తేనేగాని ద్రవం తీసుకోరాదన్న నియమం ఉందండి నాకు. 'సీసం' తర్వాతనే 'గీతం' కదండీ!" అన్నాడు. యాచకులకుకూడా ఆహారంవిషయంలో నియమాలుంటాయని వినడం నాకదే మొదటిసారి ఈ ముష్టివాడేదో అసాధారణుడై

ఉంటాడనుకున్నాను. సరే అతని యీ నాతికరినియమానికి భంగం ఎందుకు కలిగించాలని, ఘనపదార్థమైన ఇడ్లీకి ఆర్డరు యిచ్చాను. అవి రావడం, ఆహరించడం కూడా జరుగుతోంది.

"ఇంతకూ ఏవిద్యలో మీరు పండితులో చెప్పేరుకారు కవులా?" అన్నాను.

"ఉత్తకవినే అయివుంటే ఈ విచారమే లేకపోయేదేమో!" అన్నాడు దీర్ఘంగా నిట్టూరుస్తూ.

"అదెలాగ!" అన్నాను ఆశ్చర్యంతో.

రాసిన కవిత్వాన్ని అచ్చువేసి, ఆదరించే నాధుడు లేక టన్నుల కొలదీ వ్రాతప్రతులు ప్రతీ యేడు చెదలపాలవుతున్నట్లున్నూ, తత్ఫలితంగా యీ కరువురోజుల్లో తెల్లకాగితాలు దుర్వ్యయం అవుతున్నట్లున్నూ ఎవరో బాధ్యతగల సర్కారేతర ఉద్యోగి ఎక్కడో అన్నట్లు విన్నాను. మరి, యీ మహానుభావుడు కేవలం కవి అయివుంటే, నిర్విచారంగా జీవితాన్ని గడిపివేసే వాణ్ణంటున్నాడు. సాధ్యమా అని నా అనుమానం.

నా అనుమానం వెంటనే నివృత్తికూడా అయింది అతని జవాబుతో. దాని సారాంశం యిది - ఈనాడు నూటికి తొంభై పత్రికల్లో కనిపించేది రెండో తరగతి కవిత్వమేనట. సన్మానాలు కూడా అధికారికే జరుగుతున్నాయట. మిగిలిన పత్రికల తాలూకు కవిత్వపదార్థమే మొత్తం మీద కొంచం నయమట. అయినా, అది కూడా గీటుకు ఆనదట ఎక్కడైనా గీటుకు వచ్చే కవిత్వమే దైనా బయలుదేరితే అది సామాన్య మానవులందరికీ కొరక బడక పోవడం చేత, తత్సృష్టికర్తలు అజ్ఞాతంగా ఉండిపోతున్నారట. తనుకూడా ఆతరగతి వాడేనట. ఇదీ ఆ మహాకవి యిచ్చిన ఉపన్యాస సారాంశం.

నేను మర్యాదకోసం ఆ ఆత్మస్తుతిని ఆమోదించి ఊరుకున్నాను. అతను తన ఉపన్యాసాన్ని యీవిధంగాముగించాడు.

"అసలు చిన్నప్పుడే మా మామ్మ అనేది నన్ను "ఒరేయి అబ్బిగా, నీలో మంచి పాండిత్యలక్షణాలున్నాయిరా" అని. ఆవిడ దృష్టికి ఏనాడో కీర్తిశేషుడైన ఆమె భర్త అంటే మా తాత నారూపంతో తిరిగి అవతరించాడని. ఆరోజుల్లో అది విని నేను నవ్విపారేశేవాణ్ణి. కాని, యీనాడు' ఆవిడ అన్నమాటల్లో ప్రత్యక్షరం నిజమేనని తోస్తూంది." అని. అప్పటికప్పుడే అయ్యరు మూడో పళ్ళెం అందిచ్చాడు. మరి పండితుడు ఎంత ఆకలిగా ఉన్నాడో కాని,అదికూడా చూస్తుండగా నేకళీఅయిపోయింది మరోపళ్ళెనికిపురమాయించాడు.

"అయితే, యింతవరకూ మీ పాండిత్యాన్ని గుర్తించేవారే లేకపోయారా? అని అడిగేను."

"యిప్పుడు నా అదృష్టంవల్ల మీరు కనిపించారుగా. నిజంగా దేవుడే నా మొరవిని మిమ్మల్ని పంపించాడని భావిస్తున్నాను." అన్నాడు జాలిగా.

నేను కొంచం జంకేను. యీ మహాకవి తన సన్మానమహోత్సవం నా చేతులమీదుగానే జరిపించుకొంటాడేమోనని. అంతవరకు వస్తే, ఏదో వంకతో తప్పుకోలేకపోతానా అని నాకు నేనే ధైర్యం చెప్పుకున్నాను, అయినా నేనేం మాట యివ్వలేదుగా ఆ విషయంలో.

కుతూహలంకొద్దీ, "గ్రంథాలేమైనా రాశారా?" అన్నాను.

"నీకు సన్మానం ఎందుకు చేయాలోయ్?" అన్నాను.

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుట, అతిమూత్రవ్యాధిఅంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది దీనికి పత్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రీసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)

కుష్టు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి.

కాశ్మీర్

అన్నిదగ్గులకు అమోఘమైనది

గిరిజా & కో; రాజమండ్రి

"గ్రంథాలు రాసే అవకాశమే ఉంటే, ఏ పుస్తకాల దుకాణమో పెట్టుకోలేకపోయేవాణ్ణా? ఏ మోటివారినో ఆశ్రయించి." అన్నాడు.

కవులెప్పుడూ యింతేలే! పరాధీనులు!

"పోనీ ఏ చిన్నకథలో భావగీతాలో రాసి పత్రికలకు పంపలేకపోయారా, కాఫీ ఖర్చుకైనా వచ్చేది?"

"పోన్లెద్దురూ, పాడుకథలూ, చచ్చు భావగీతాలూను! ప్రతీ ముష్టివాడి జీవితం ఒకకథే. వాడు ఆలాపించేవన్నీ భావగీతాలే. వాటికేమైనా నియమాలు కావాలా ఏమన్నానా? అథవా రాసినా, నూటికి తొంభైతొమ్మిది పత్రికాధిపతులు అచ్చు కాపీతో సంతుష్టి పొందమనేవారేగా. అది అమ్మకుని తింటే కడుపు నిండనా, కాలునిండనా?" అన్నాడు నిస్పృహతో.

మనిషి కొంచెం సరుకున్నవాడిలాగే కనిపిస్తున్నాడు. యిక పళ్ళేలరాక ఆపు చేయించి, అయ్యారును యిక కాఫీ తెమ్మన్నాను. అతడు వెంటనే రెండని సరిదిద్దేడు. దాన్ని కొట్టిపారేస్తు, "నేను యిప్పుడే తీసుకున్నాను. నాకు అక్కర్లేగులెండి" అన్నాను నేను.

"పోన్లెండి. నేనే పుచ్చుకుంటాను. వృథాగా విడిచిపెట్టేస్తామా! మనదేం డబ్బా, మన్నా?" అన్నాడు బాధ్యత తెలిసినవాడికి మల్లే.

అప్పుడే ఉమ్మడిప్రయోగం ఆరంభించాడు పండితుడు. యిప్పటివాళ్ళకు కొంతమంది కున్న జబ్బే యిది. చోటిచ్చేవరకూ ప్రాధేయపడుతారు. తీరా దయతలచి చోటిస్తే, కాళ్లు బారజాపి పడుకుని, యింక లేవరు. మరి, అట్టివాళ్ళకు ఆదర ణెక్కణ్ణుంచి వస్తుంది చెప్పండి?

అయ్యారు కాఫీలతోపాటు, బిల్లుకూడా ప్రసాదించాడు, సాల గ్రామదానం విలువకి. అంతటితోనైనా పూర్తయిందని సంతోషించవలసి వచ్చింది, లేని తద్దినం తెచ్చిపెట్టుకున్నందుకు. అతిథి నాకన్న ముందుగానే వీధిలోకి నడిచాడు. వెనకాల, నేను బిల్లు చెల్లించివచ్చి ఆయన్ను కలుసుకున్నాను. అంతటితో ఆ సమావేశం ముగిద్దామని ముఖ్యంగా మూడుమాటల్లో అడిగేశాను "మీరు యింతకూ ఏ విద్యలో పండితులని." తెలుసుకుని ఉంటే ఎందుకైనా మంచిదని నాపిచ్చి ఊహ. డబ్బు ఖర్చైనా ఒక మహాపండితుని సహవాసమైనా దొరుకుతుందికదూ మరి!

అతను నవ్వుతూ, "నా మచ్చుగీతిక విలువ రూపాయి పావలా అని మీరూ తెలుసుకున్నారను కుంటాను. మరో ఆదివారం మీయింట్లో మధ్యాహ్నికానికి ఏర్పాటుచేస్తే నా పాండిత్యం మీకు బోధపడుతుంది." అన్నాడు.

నేను తెల్లబోయాను. అయితే యితగాడు తిండిలోనే మహాపండితుడన్నమాట! ఆ వెధవ పాండిత్యానికి బోడి సన్మానమొకటా? ఒక్కసారి ఆ చెంప యీ చెంప వాయిద్దామనుకున్నాను.

కాని, "నలుగురిలోనూనా? ముందు నా బతుకే అల్లరిపాలవుతుంది. కాఫీనీళ్లు పోయిస్తానని తీసుకువచ్చి, తీరా పోయించాక తంతావా?" అని పాడుసభ్యత అడ్డు వచ్చింది. నిజమే. యీ మోసానికి సాక్షులెవరూ లేరుగా.

నేను మరి జవాబు చెప్పకుండా రోడ్డుమీద పడ్డాను. అతను యింకా నా వెనకాలే వస్తూ, "వీలుగా ఉంటే, వచ్చే ఆదివారమే ఏర్పాటు చేయించండి. మీకు సావకాశం కూడా ఉంటుంది."

"ఏడిసినట్లే ఉంది. తిండిపోతుకుకూడా సన్మానమే?" అన్నాను వళ్లు మండిపోయి.

"అదేమిటండీ, తినడం పాండిత్యం కాదంటారా? ఏదీ, ఎవరైనా నాతో సమానంగా తిని, జీర్ణం చేసుకోమనండి, నా చెవు కదపా యిస్తాను" అన్నాడు సవాలుగా.

నా మనస్సు, "నిజమేస్రోయ్" అంది.

కాని, నాలో నేను "భగవంతుడు కొంతమందికి కొన్ని విద్యల్లో పాండిత్యమిస్తే, వీడికి తినడంలో పాండిత్యంయిచ్చాడు" అని సంతుష్టితో, చరచరా ముందుకు సాగిపోయాను, మళ్ళామాట్లాడకుండా! అతను కూడా యిక నాతో లాభంలేదనుకుని కాబోలు, ఆగిపోయాడు.

పదిహేనురోజులదాకా, నేను తిరిగి అటువైపు వెళ్లలేదు, ఆ మహా పండితుని సన్మానసంఘాధ్యక్ష పదవి ఎక్కడ నామీద పడుతుందోనన్న భయంతో.

ఒకనాడు తప్పని సరిగా అటువైపు వెళ్ళవలసివచ్చింది. అప్పటికీ ఆ హోటలు గుమ్మానికి దూరంగానే నక్కుతూ వెడుతూంటే,

"బాబూ సన్మానం, ఒక్క సన్మానం చేయించండి" అన్నమాటలు వినిపించాయి. యింకా ఎవరూ సన్మానం చెయ్యలేదేమో ఆ మహాపండితుడికి. బడితెపూజతో కాని వదలదేమో ఆ సన్మాన యాచన! ఎప్పటికైనా ఎవరైనా ప్రయత్నించి చూడకపోతారా? ప్రపంచంలో అందరూ నావంటి సానుభూతిపరులే వుంటారని హామీ ఏదీ? ★